# Francisco Sardinha releases 'India's Christian Heritage'

Staff Reporter

**HYDERABAD:** 'India's Christian Heritage', a publication on the history and heritage of Christianity in the country, was released during the 15th Triennial Conference and platinum jubilee celebrations of the Church History Association of India (CHAI), at Jeevan Jyothi on Sunday.

### 150 church historians

Francisco Sardinha, Member of Parliament and Chairman of the Estimates Committee released the book on the concluding day of the four-day-long conference that saw the participation of 150 church historians from across the country.

### 60 papers presented

Around 60 papers on the theme 'Indian Christian Historical and Cultural Studies: Yesterday, Today and Tomorrow' were presented and discussed during the conference and an exhibition on the church beginnings from 52 AD to the present time was also held.

The Triennial Conference also unanimously elected Dr. Jetti A.Oliver of CHAI as its president for the triennial period between 2011 and 2014.

HINDU MONDAY 10-10-2011

18.10.2011

# దేశ సమగ్రత కోసం క్రైస్తవులు కృషి చేయాలి

## చర్చ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆలివర్



హైదరాబాద్,(ఆంధ్రప్రభ ప్రతినిధి) : దేశ సమగ్రత, సమైక్యత కోసం క్రైస్తవులు కృషి చేయాలని చర్చ్ హిస్టరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా ఎన్నికైన జెట్టీ ఆలివర్ అన్నారు. ఆదివారం ఇక్కడ జరిగిన చర్చ్ అసోసియేషన్ 15వ త్రైవార్షిక సదస్సులో ఆయన ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై పెట్టిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని, క్రైస్తవుల హక్కుల కోసం కృషి చేస్తానని అన్నారు. చర్చ్ ఫాదర్లు త్యాగమయ, ఆదర్శ జీవన విధానాలను అలవర్చుకోవాలని కోరారు. ఈ సదస్సును గోవా మాజీ ముఖ్యమంత్రి, పార్లమెంట్ అంచనాల కమిటీ చైర్మన్, ఎంపి ఫ్రాన్సిస్కో సెర్దిన్హా ప్రారంభించిన విషయం విదితమే. ఈ నాలుగురోజుల కార్యక్రమాల్లో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 60 మంది ప్రతినిధులు తమ పరిశోధనా పత్రాలను సమర్పించారు. చర్చ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జార్జ్ మాంచెర్రీ రూపొందించిన ఇండియన్ హెరిటేజ్ గ్రంథాన్ని ఫ్రాన్సిస్కో ఆవిష్కరించారు. ముంబైకి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ జోన్ దియాస్, కాలికట్‌కు చెందిన ప్రొఫెసర్ కెజె జాన్, డెహ్రాడూన్‌కు చెందిన డాక్టర్ జార్జ్, డాక్టర్ ఫ్రాన్సిస్, థోనిప్పర, ఎమ్మెల్యే క్రిస్టీనా లాజరస్ తదితరులు పాల్గొన్నారు.

Andhra Prabha

# పరమత సహనమే క్రైస్తవం అభిమతం

## గోవా మాజీ ముఖ్యమంత్రి



ఇండియాస్ క్రిస్టియన్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఫ్రాన్సిస్ కో

తార్నాక, న్యూస్‌టుడే: పరమత సహనమే క్రైస్తవ మతం అభిమతమని గోవా మాజీ ముఖ్యమంత్రి, ఎంపీ ఫ్రాన్సిస్ కో అన్నారు. తార్నాకలో జరిగిన చర్చిస్ హిస్టరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్లాటినం జూబ్లీ ముగింపు ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫ్రాన్సిస్ కో మాట్లాడుతూ... క్రైస్తవ మతాన్ని క్రీస్తు శకం 52లో ఏసుక్రీస్తు శిష్యుడైన థామస్ భారతదేశంలో వ్యాప్తి చేశారన్నారు. ఈ చరిత్రను మరుగు పరిచి 18వ శతాబ్దంలో వచ్చిన ఆంగ్లేయులు ద్వారానే క్రైస్తవ మతం భారత దేశంలో ప్రవేశించిందన్న వాదానికి అర్థం లేదన్నారు. భిన్నమతాలకు నిలయమైన హైదరాబాద్‌లో ఈ ఉత్సవాలు జరగడం భారతీయ సంస్కృతిని, సంప్రదాయాలకు అద్దం పడుతున్నాయని పేర్కొన్నారు. క్రీస్తు బోధనలు ఆచరణీయమని చెప్పారు. అనంతరం ఇండియాస్ క్రిస్టియన్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రొ. జోన్, రెవరెండ్ డా.జార్జ్, ఫాదర్ ఫ్రాన్సిస్, డా. జెట్టి ఓలీవర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి హిస్టరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కొత్త అధ్యక్షుడిగా ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ ఆఫ్ చర్చిస్ చైర్మన్ డా. జెట్టి ఓలీవర్‌ను ఎనుకున్నారు. క్రైస్తవ చారిత్రక నేపథ్యంపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

మంగళవారం 11.10.2011 | విశాలాంధ్ర-హైదరాబాద్

# ఇండియన్ క్రిస్టియన్ పుస్తకావిష్కరణ



ఇండియన్ క్రిస్టియన్ పుస్తకావిష్కరణ చేస్తున్న గోవా మాజీ ముఖ్యమంత్రి ఫ్రాన్సి

తార్నాక, (వి.వి) : పరమత సహనమే క్రైస్తవ మతం అభిమతమని గోవా మాజీ ముఖ్యమంత్రి, ఎంపి ఫ్రాన్సిస్ పేర్కొన్నారు. చర్చిస్ హిస్టరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్లాటీనమ్ జూబ్లీ ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఇండియన్ క్రిస్టియన్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28వ శతాబ్దంలో వచ్చిన ఆంగ్లేయుల ద్వారా క్రైస్తవ మతం భారత్‌లో ప్రవేశించిందన్న వాదానికి అర్థం లేదన్నారు. క్రైస్తవ తత్వాన్ని క్రీస్తు శకం 52లో ఏసుక్రీస్తు శిష్యుడైన థామస్ భారత్‌లో వ్యాప్తి చేశారని అన్నారు. భిన్న మతాలకు నిలయమైన హైదరాబాద్‌లో ఉత్సవాలు జరగడం భారతీయ సంస్కృతికి అద్దం పడుతుందన్నారు. ఈ సందర్భంగా చర్చి హిస్టరి అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా డా॥ జెట్టి ఆలివర్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రొ॥ జేన్ రెవరెండ్, డా॥ జర్జ్, ఫాదర్ ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియాస్ క్రిష్టియన్ హెరిటేజ్ పుస్తకం ఆవిష్కరణ

తార్నాక, టీ న్యూస్: సర్వమతాల పట్ల సహనం పాటించడమే క్రైస్తవ మత అభిమతమని గోవా మాజీ ముఖ్యమంత్రి ఎం.పి ప్రాన్సిస్ కో అన్నారు. తార్నాకలో జరిగిన చర్చిస్ హిస్టరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్లాటినమ్ జూబ్లీ ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇండియాస్ క్రిష్టియన్ హెరిటేజ్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో క్రైస్తవ మతం కేవలం బ్రిటీష్‌వారి రాకతో మాత్రమే రాలేదని, అంతకుముందు క్రీస్తు శకం 52లో వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో డా. జెట్టి ఎ ఒలివర్, ప్రా. జోన్, రెవరెండ్ డా. జార్జ్, ఫాదర్ ప్రాన్సిస్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి హిస్టరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కొత్త అధ్యక్షుడిగా డా. జెట్టి ఒలివర్‌ను ఎన్నుకున్నారు.



క్రిష్టియన్ హెరిటేజ్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న గోవా మాజీ సీఎం ఫ్రాన్సిస్‌కో, మత పెద్దలు